క్లుప్తంగా

ఓజోన్ పొరను కాపాడుకుందాం



బహుమతులు పొందిన విద్యార్థులు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ మాట్లాడుతూ సూర్యుడు నుంచి వచ్చే అతినీల లోహిత కిరణాలను ఓజోన్ పొర భూమిపై చేరకుండా సమస్త జీవ రాశులను కాపాడుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు రంగోళి పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు. ఓజోన్ పొర పరిరక్షణపై అవగాహన

గంభీరావుపేట: ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, రసాయన శాస్త్ర అధ్యాపకురాలు వాణి ఓజోన్ పొర తరుగుదలకు కారణాలు, దాని పరిరక్షణకు చేపట్టే కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. పవర్ ప్రజెంటేషన్ చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అధ్యాపకులు ధర్మపురి, ఆంజనేయులు, శ్రావణ్‌కుమార్, ఆదివిష్ణు, భిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్, సుచరణ్, కృష్ణప్రసాద్, మహేష్, రాములు, శైలజ, దీపిక, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ డ్రైవర్, కండక్టర్లకు సన్మానం

వేములవాడఅర్బన్: వేములవాడ ఆర్టీసీ డిపో పరిధిలో ఈ నెలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లకు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం డిపో మేనేజర్ శ్రీనివాస్ నగదు బహుమతి అందించి సన్మానించారు. టీఐటీ సత్యనారాయణ, ఏఎంఎఫ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

గసికంటి శ్రీలతకు డాక్టరేట్

వేములవాడరూరల్: ఉస్మానియా విశ్వ విద్యాలయం లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో గసిగంటి శ్రీలత డాక్టరేట్ పట్టా అందుకున్నారు. డాక్టర్ మురళీప్రసాద్ (సెంటర్ ఫర్ ఎకనామిక్స్, సోషల్ స్టడీస్) హైదరాబాద్ పర్యవేక్షణలో ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్ అండ్ సర్వీసెస్ అవైలబుల్ టు హ్యూమానిటీస్ స్కాలర్స్ – ఏ స్టడీ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఓయూ అధికారులు ఆమెకి పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం శ్రీలత పట్టణంలోని శాత్రాజపల్లి రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో లైబ్రేరియన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

బద్దిపోచమ్మకు బోనం



వేములవాడ: వేములవాడ రాజన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న భక్తులు బద్దిపోచమ్మకు మంగళవారం బోనం మొక్కులు చెల్లించుకున్నారు. వసతి గదుల నుంచి నెత్తిన బోనాలతో డప్పుల చప్పుళ్లతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనం, కల్లుసాక, పట్నం మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు భక్తుల ఏర్పాట్లను పరిశీలించారు.

వృత్తి శిక్షణ సంస్థల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్లకల్చరల్: రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన మైనార్టీలకు వివిధ రంగాల్లో వృత్తి శిక్షణ కోర్సులు నిర్వహించేందుకు నిర్ణయించింది. ఐటీ, హెల్త్ ఎడ్యుకేషన్, హెల్త్, అకౌంటింగ్, కన్‌స్ట్రక్షన్, వెటర్నరీ తదితర రంగాల్లో శిక్షణ ఇచ్చే సంస్థల నుంచి ట్రైయినింగ్ పార్ట్‌నర్లుగా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ, ప్రైవేట్ వృత్తి శిక్షణ సంస్థలనుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి రాధాబాయి ప్రకటనలో తెలిపారు. జాతీయ నైపుణ్య శిక్షణాభివృద్ధి సంస్థ, టాస్క్, ఈజీఎంఎం, మెప్మా గుర్తింపు పొంది ఉండాలన్నారు. స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లేదా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్, ట్రెనింగ్‌తో గుర్తింపు పొంది ఉండాలన్నారు. అర్హతే, ఆసక్తి గల వృత్తి శిక్షణ సంస్థలు తమ దరఖాస్తులను టీజీఎంఎఫ్‌సీ, హెడ్ ఆఫీస్, ఐదో అంతస్తు, హజ్ హౌజ్, రజాక్ మంజిల్, నాంపల్లి, హైదరాబాద్ చిరునామాకు పంపించాలని సూచించారు.

మొక్కలను సంరక్షించాలి

గంభీరావుపేట: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం అధికారులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఎంపీడీవో సత్తయ్య తన తల్లి పేరిట మొక్క నాటారు. అధికారులు, సిబ్బంది నాటిన మొక్కలను సంరక్షించాలని కోరారు. ఎంపీవో రాజు, కార్యదర్శి ప్రవీణ్, ఏపీవో కొమురయ్య, టీఏలు రాజు, నాగరాజు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.



ముస్తాబాద్: రాజ్‌స్టార్ యూత్ గణేశుడి శోభాయాత్రలో దాండియా ఆడుతున్న మహిళలు



కోనరావుపేట: బావుసాయిపేటలో నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు



కోనరావుపేట:పాఠశాలలో వినాయకుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న చిన్నారులు



గంభీరావుపేట: నిమజ్జన ఊరేగింపులో దిల్ యూత్ సభ్యులు

గంగమ్మ ఒడికి గణనాథుడు

జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. పది రోజులుగా విశేష పూజలందుకున్న గణనాథులను భక్తులు భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు. విద్యార్థులు, చిన్నారులు, యువకులు, గణనాథులను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. మేళతాళాలు, డప్పుచప్పుళ్లు, భాజా బజంత్రీల మధ్య జై భోలో గణేశ్ మారాజ్‌కీ జైజై అంటూ కేరింతలు దుతూ ఆనందోత్సాహాలతో యువకులు, యువతులు, మహిళలు కోలాటాలు ఆడుతూ, చిన్నారులు నృత్యాలు ఒగ్గు కళాకారుల నృత్యాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



ఇల్లంతకుంట : గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న విద్యార్థులు



తంగళ్లపల్లి: ఓబులాపూర్‌లో ..

ప్రభుత్వవిప్‌ను కలిసిన గల్ఫ్ కార్మిక నాయకులు

వేములవాడ: గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సోమవారం జీవో విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గల్ఫ్ కార్మిక సంఘం నాయకులు మంగళవారం వేములవాడలో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల రవిగౌడ్, టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, ఎన్నారై సెల్ అంతర్జాతీయ అధ్యక్షుడు మంద భీమ్‌రెడ్డి, గల్ఫ్ ఉద్యమ నాయకులు శ్రీనివాసరావు, సిరిసిల్ల జిల్లా గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట ధర్మేందర్, గల్ఫ్ కార్మిక నాయకులు తదితరులున్నారు.

విశ్వకర్మ జయంతోత్సవంలో ప్రభుత్వవిప్

పట్టణంలోని భగవంతరావునగర్‌లో మంగళవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి మహోత్సవంలో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజలకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

నిధులు కేటాయించాలి

వేములవాడరూరల్: వేములవాడ పరిధిలోని శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం సభ్యులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిశారు. సంఘం అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. గ్రామాన్ని వేములవాడ మున్సిపల్ విలీనం నుంచి తొలగించి శాత్రాజుపల్లి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. సంఘం అధ్యక్షుడు గుడిసె మనోజ్ కుమార్, సభ్యులు గుడిసె శంకర్, గుడిసె కొమురయ్య, మెట్ట దేవానంద్, పురుషోత్తం, శంకర్, కుమార్, తిరుపతి, జీవన్, పవన్ కుమార్, అనిల్ కుమార్, మనోజ్ కుమార్, ప్రభాకర్, అమర్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



వేములవాడరూరల్: ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో సంఘం సభ్యులు

వేములవాడఅర్బన్: రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన దుకాణాలను నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ సల్మాన్‌రెడ్డి, కౌన్సిలర్ నీలం కల్యాణి, డైరెక్టర్లు కాశ శ్రీనివాస్, పోచవేని నాగరాజు, బొజ్జ భారతి, జడల రవీందర్, చిలివేరి శ్రీనివాస్, సత్తయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

కార్యాలయాల్లో జెండావిష్కరణ

సిరిసిల్లటౌన్/ ముస్తాబాద్/ చందుర్తి/కోనరావుపేట: జిల్లావ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాతబస్టాండ్ వద్ద సర్దార్ వల్లాభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జాతీయజెండా ఆవిష్కరించారు. పార్టీ రాష్ట్ర నాయకుడు ఆడెపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు. సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి ఆధ్వర్యంలో అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కోనరావుపేట మండంలంలోని సుద్దాలలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య విగ్రహాలకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నాగరాజు నివాళి అర్పించారు



చందుర్తిలో జెండా ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు



సిరిసిల్లటౌన్: తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ నేతల నిరసన



చందుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం

సిరిస్లిలటౌన్/బోయినపల్లి/చందుర్తి/ ముస్తాబాద్/ గంభీరావుపేట/వీర్నపల్లి: సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడాన్ని నిరసిస్తూ సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని మండలకేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో సిరిసిల్లలోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకంగా చేశారు. బోయినపల్లి, చందుర్తి, ముస్తాబాద్, గంభీరావుపేట, వీర్నపల్లి మండలకేంద్రాల్లో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు.



బోయినపల్లిలో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ..

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



బోయినపల్లిలో జెడ్పీ సీఈఓ వినోద్ జెండావందనం



కోనరావుపేట: కాంగ్రెస్ కార్యాలయంలో..



గంభీరావుపేట: జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు



వేములవాడ : జెండా ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ మాధవి



ఇల్లంతకుంట: తహసీల్దార్ కార్యాలయంలో..

సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయజెండాను ఆవిష్కరించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ జాతీయ జెండా ఎగురవేశారు. పాత బస్టాండ్‌లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్, కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి తదితరులతో కలిసి నివాళి అర్పించారు. జిల్లా కేంద్రంలోని సినారె స్మారక జిల్లా గ్రంథాలయంలో అదనపు కలెక్టర్ ఎస్.ఖీమ్యానాయక్ జాతీయ జెండా ఆవిష్కరించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 17వ పోలీస్ బెటాలియన్‌లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కమాండెంట్ శ్రీనివాసరావు జాతీయజెండా ఆవిష్కరించారు.మున్సిపల్ కార్యాలయం,ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌పై మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ జాతీయ జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్

ధర్మపురి లక్కీ డిప్‌లో వేములవాడ వాసికి తులం బంగారం



బంగారం అందజేస్తున్న నిర్వాహకులు

వేములవాడ: వేములవాడకు చెందిన తోట కాత్యాయని జగిత్యాల జిల్లా ధర్మపురిలోని కాశెట్టివాడ గణనాథుని మంటపంలో మంగళవారం నిర్వహించిన లక్కీ డ్రాలో తులం బంగారం గెలుచుకున్నట్లు ఆమె బంధువులు తెలిపారు. ఈసందర్భంగా తోట కాత్యాయని, తోట అనిల్‌కు కుటుంబ సభ్యులు, బంధువులు శుభాకాంక్షలు తెలిపారు. రూ.250 చొప్పున మూడు కూపన్లు తీసుకున్నట్లు అనిల్ పేర్కొన్నాడు.



కోనరావుపేటలో చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

విశ్వకర్మలకు రుణాలు అందించాలి

కోనరావుపేట: విశ్వకర్మలకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించాలని విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు చందనగిరి గోపాల్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేశారు.



బోయినపల్లిలో..

బోయినపల్లి మండలకేంద్రంలో మండల విశ్వకర్మ ఐక్యసంఘం అధ్యక్షుడు ఉదారి నర్సింహాచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు

గంభీరావుపేట: మండలకేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలను స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

తహసీల్దార్‌కు వినతి



తంగళ్లపల్లి: మండలంలోని డబుల్ బెడ్‌రూం సముదాయం (కేసీఆర్ నగర్)ను మండెపల్లి గ్రామ పంచాయతీలో కలపొద్దంటూ మండెపల్లి గ్రామస్తులు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కేసీఆర్ నగర్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ఉందని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూంల నిర్మాణం కోసం ఇప్పటికే 344 ఎకరాల భూమి కోల్పోయామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు బుస్స లింగం, రాజయ్య, రాజు, మహిపాల్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చందాలతో అంత్యక్రియలు

తంగళ్లపల్లి: మండలంలోని దేశాయిపల్లె గ్రామానికి చెందిన తిప్పారపు సత్యనారాయణ (60) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్తులు చందాలు పోగు చేసి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

ప్రధానిమోడీ జన్మదిన వేడుకలు

వేములవాడ/బోయినపల్లి/ ఇల్లంతకుంట/ ముస్తాబాద్: ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా వేములవాడ బీజేపీ నాయకులు మంగళవారం రాజన్నకు కోడె మొక్కు చెల్లించుకున్నారు. బోయినపల్లి, ఇల్లంతకుంట, ముస్తాబాద్ మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ నాయకులు కేకట్ కట్‌చేశారు. స్వీట్లు పంపిణీ , రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



వేములవాడ: రాజన్నకు కోడె మొక్కు చెల్లించుకుంటున్న బీజేపీ నాయకులు

సిరిసిల్ల: సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్ వీధిలోని ఓ చెట్టు ఒకేవైపు ఒరిగి ఉంది. ఆ దారిలో వెళ్లే వాహనాలను తాకుతుండగా గాలివానకు కూలిపోయే ప్రమాదం ఉంది. సిరిసిల్ల మున్సిపల్‌లో సిటిజన్ యాప్‌లో ఫిర్యాదు చేశాం. అయినా స్పందించడం లేదు. ప్రమాదం జరగకుమేందే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.



సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : మీర్జా ఫసత్ అలీభేగ్, మున్సిపల్ కమిషనర్, సిరిసిల్ల. ఫోన్ నంబర్: 98499 05879

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048, 9705346626

సంక్షిప్త వార్తలు

● **బాధ్యతలు స్వీకరణ**

కోనరావుపేట: మండలంలోని మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్‌గా ఏ. శివకుమార్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన కంకణాల సాగర్ బదిలీపై వెళ్లగా మండెపల్లి మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న శివకుమార్ బదిలీపై వచ్చారు.

● **ఓటరు నమోదు కార్యక్రమం**

సిరిసిల్ల అర్బన్: పట్టణంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ ఉట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా తెలంగాణ టీచర్స్ లెక్చరర్ ఫోరం అధ్యక్షుడు మాసం రత్నాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు.

● **19న కమిటీ ఏర్పాటు**

సిరిసిల్ల అర్బన్: చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల కోసం ఈనెల 19న పట్టణంలోని లహరి ఫంక్షన్ హాల్‌లో కమిటీని వేస్తున్నట్టు మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. సీపీఐ జిల్లా నాయకులు పంతం రవి, విద్యార్థి నాయకులు పోకల సాయి, ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

● **ఉచిత కంటి వైద్యశిబిరం**

కోనరావుపేట: మండలంలోని మర్తనపేటలో హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. సిరిసిల్లలోని ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రికి చెందిన వైద్యులు అక్షయ గ్రామంలోని ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. 25 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. ఆస్పత్రి సిబ్బంది రాజ్‌కుమార్, నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.

● **నేడు దరఖాస్తులకు ఆహ్వానం**

తంగళ్లపల్లి: మండలంలోని బద్దెనపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో జువాలజీ (జంతుశాస్త్రం) బోధించేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంగళవారం ప్రిన్సిపాల్ దర్శనాల పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. అసక్తిగల అభ్యర్థులు బుధవారం మధ్యాహ్నం 3గంటల్లోపు దరఖాస్తులు అందించాలన్నారు.

● **రక్తహీనత పరీక్షలు చేయించుకోవాలి**

బోయినపల్లి: బాలింతలు, బాలికలు రక్తహీనత పరీక్షలు చేయించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల పేర్కొన్నారు. మండలంలోని తడగొండ -2 అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రమేశ్, పంచాయతీ కార్యదర్శి సుమలత, అంగన్వాడీ టీచర్ రాజమణి, తదితరులు ఉన్నారు.

● **కేసీఆర్‌నగర్‌లో పారిశుధ్య పనులు**

తంగళ్లపల్లి: కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూం సముదాయంలో కలెక్టర్ ఆదేశాలతో పారిశుధ్య పనులు ప్రారంభమయ్యాయి. మంగళవారం మండెపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఆధ్వర్యంలో జీపీ కేసీఆర్ నగర్‌కాలనీలో చెత్తను సేకరించి రోడ్లను శుభ్రం చేసే పనులు ప్రారంభించారు.

● **దోమలమందు పిచికారీ**

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని ఎస్సీకాలనీ వద్ద ఓ ఇంట్లో ఆంధ్ర ప్రాంతానికి చెందిన భార్యాభర్తలు ఉంటున్నారు. మూడ్రోజుల క్రితం దాసరి ప్రసాద్ అనే వ్యక్తికి జ్వరంరాగా ఆస్పత్రికి వెళ్లడంతో డెంగ్యూ పాజిటివ్ వచ్చింది. చికిత్స అనంతరం ఇంటికి రాగా మంగళవారం వైద్యసిబ్బంది అంగన్‌వాడీ టీచర్లు వీవోలు వివరాలు సేకరించారు. పీహెచ్‌సీ ఆరోగ్య వైద్యాధికారి వెంకటరమణ చుట్టుపక్క పరిసరాల్లో దోమల మందు పిచికారీ చేయించారు.

● **చికిత్స పొందుతూ మృతి**

వీర్నపల్లి: మండలంలోని బంజేరు గ్రామానికి చెందిన గూగులోత్ సుభాష్ (40) కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య సోనాక్షి, కూతురు లక్కీ, కుమారుడు వర్షిత్ ఉన్నారు.

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
సిరిసిల్ల : రఘు - 7331119957
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా :
9951602934, 9010610963
Office mail : knrjagati@gmail.com